విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 05, అక్టోబరు 2024

జేఎన్టీయూ బాస్కెట్బాల్ ఎంపికైన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు జేఎన్టీయూ ఏ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ టీం కు ప్రతినిధులు గా ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. బి.టెక్ మూడవ సంవత్సరము కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) చదువుతున్న జీవన్ బాస్కెట్‌బాల్ టీం పురుషుల టీం కు , బి.టెక్ చివరి సంవత్సరము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న నిహిత కృష్ణ , కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ చదువుతున్న లక్ష్మి తనూజ , మొదటి సంవత్సము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) చదువుతున్న పీ. వైష్ణవి లు జె.యెన్.టి.యు యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ మహిళల టీం కు ప్రతినిధులు గా ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు బృందం విద్యార్థులు అభినందనలు తెలిపారు.

పప్పుశనగ రాయితీ శాతం పెంచాలి- సీపీఐ

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్రంలో విత్తన పప్పుశనగ ధరను ప్రభుత్వం 94 రూపాయలుగా నిర్ణయించి, 25% సబ్సిడీతో 70 రూపాయల 50 పైసలుగా నిర్ణయించిందన్నారు. ఓపెన్ మార్కెట్ ధరతో పోలిస్తే కేవలం ఏడు రూపాయల 50 పైసలు మాత్రమే రైతులకు సబ్సిడీ గా దక్కుతుంది అన్నారు. ప్రభుత్వం మార్కెట్ ధరను 94 లెక్కించి 25% సబ్సిడీతో 7 రూపాయల 50 పైసలకు కేజీ ఇవ్వడం రైతులకు పెద్దగా ప్రయోజనం చేకూర్చదు. అందువల్ల పప్పు శనగ సబ్సిడీని 50 శాతానికి పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓపెన్ మార్కెట్ ధరపై 25 శాతం సబ్సిడీ ఇస్తే ఆరు రూపాయల లోపల లభించేది. రైతుకు వంద కేజీలు మాత్రమే సబ్సిడీతో ఇస్తున్నారు. మిగిలిన సరుకు ఓపెన్ మార్కెట్ లో కొనాల్సిందే అని పేర్కొన్నారు . రాష్ట్రంలో రాయలసీమ, ప్రకాశం జిల్లాలో లక్షల ఎకరాలలో పప్పు శనగ పంట వేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి అనంతపురము, సత్యసాయి జిల్లాలో లక్ష ఎకరాలకు పైబడి సాగు చేస్తున్నారు. ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు సరిపడే విత్తన పప్పు శనగ అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఏఐఎస్ఎఫ్ మహాసభల కరపత్రాలు విడుదల చేసిన రిజిస్ట్రార్

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: విజయనగరంలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను పరిపాలన భవనంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీకి నిధులను కేటాయించాలని.. విశ్వవిద్యాలయ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్ల డిగ్రీని.. మరో సంవత్సరం పెంచి ట్యూషన్ సెమిస్టర్ ,ఫీజులు తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని.. హామీని నిలబెట్టుకుని అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వసతి, మౌలిక సౌకర్యాలపై ప్రభుత్వం దృష్టి సారించుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి మహేష్, శీనా నాయక్ జ్యోతి మహేష్ బాబు , మణి మాల పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ వినతి

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణం ఉర్దూ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని అదే విధంగా గుత్తి పామిడి పట్టణాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని గత ఎన్నో సంవత్సరాలుగా ఏఐఎస్ఎఫ్ గా ధర్నా లు రాస్తారోకో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుత్తి పట్టణానికి విచ్చేసినప్పుడు వినతిపత్రం ఇచ్చి విద్యరంగం లో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని శుక్రవారం గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యులు పార్టీ ఎమ్మెల్యే గుమ్మానూరు జయరాం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లినందుకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య కృతజ్ఞతలు తెలిపారు.

పిడుగుపాటుకు వృషభం మృత్యువాత

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని దేవగిరిక్రాస్ శివారులోని శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో వర్షంతో పిడుగుపడి ఓఎద్దు మృత్యువాతపడింది. మరో ఎద్దు, ఎనిమిది మంది వ్యవసాయ కూలీలు, రైతులు తృటిలో ప్రాణపాయం నుంచి తప్పించుకోన్నారు.స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన నాగన్న అనే రైతు తన మూడు ఎకరాల పొలంలో ఆనపకాయలు సాగు చేసాడు. ఆనపకాయల కోత కోసం తన రెండు ఎద్దుల బండిలో కూలీలు ఎక్కించుకొని పొలానికి వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటికి వెళ్దామని అనుకుంటున్న సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో పెద్ద శబ్దంతో ఎద్దులు సమీపంలో పిడుగుపడింది. ఈ ప్రమాదంలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృత్యువాతపడింది. మరో ఎద్దుకు కన్నుకు గాయం అయ్యి ప్రాణాపాయం నుండి తప్పించుకుంది. కొద్ది దూరంలో ఉన్న మరో 8 మంది ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ఇద్దరు మహిళలు స్పృహ తప్పిపోయి తిరిగి కోల్కొన్నారు. మృత్యువాతపడిన ఎద్దు విలువ రూ.75వేలు ఉంటుందని వసంతకుమార్ తెలిపారు.

ఎక్సైజ్ సీఐగా ఉమాభాయ్

విశాలాంధ్ర-కణేకల్లు టౌన్: కనేకల్‌లో కొత్తగా ఎక్సైజ్ సీఐగా ఉమాబాయి బాధ్యతలను చేపట్టారు. ఇంతకు ముందు కనేకల్ గ్రామంలో ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న సిఐ మురళి కిషోర్ బదిలీపై పుట్టపర్తి జిల్లా కోడికొండ చెక్పోస్టు బదిలీపై వెళ్లారు. ఆస్థానంలోకి ఉమాభాయి సిఐ గా బాధ్యతలు చేపట్టారు. సిఐ ఉమాదేవి ఇంతకుముందు రాయచోటి నందు ఇంటెలిజెన్స్ వింగ్‌లో పనిచేసేవారు. బదిలీపైనా కనేకల్ గ్రామానికి వచ్చారు ఆమెకు ఎక్సైజ్ సిబ్బంది వారు స్వాగతం పలికారు. తర్వాత సిఐ ఉమాబాయి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇకనుండి కర్ణాటక నుండి మద్యం రవాణా తర్వాత ప్రధానంగా గంజాయి లాంటి విక్రయాలు లేకుండా మద్యం అక్రమాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

విశాలాంధ్ర-యాడికి: పామిడి మండలంకు బదిలీపై క్రొత్తగా వచ్చిన అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండల ఎంపిడిఓ గా కె. తేజశ్వని, ఇఓఆర్డీగా డి. రాజేంద్ర కృష్ణ కుమార్,పామిడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా గోపాల్,తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, భాస్కర్ రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఎం. భరత్ కుమార్, టైపిస్ట్ గా కృష్ణతేజ వీరంతా ఆయా కార్యాలయాల్లో శుక్రవారం ఉదయం10 గంటలకు పదవీబాధ్యతలు స్వీకరించారు. ఆకార్యాలయ ఉద్యోగస్తులు, సిబ్బంది, సచివాలయాల ఉద్యోగులు వారికీ పుష్ప గుచ్ఛం అందచేసి శుభకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు ఈసందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగస్తులు, సిబ్బంది,ప్రజాప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పండమేటి రాయుని పార్కుకు పూర్వవైభవం

విశాలాంధ్ర-రాప్తాడు: గత టీడీపీ హయాంలో రూపుదిద్దుకున్న పండమేటి రాయుని పార్కు వైసీపీ నాయకుల నిర్లక్ష్యంతో మరుగున పడిందని, త్వరలోనే పూర్వవైభవం తెస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళీ అన్నారు. పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయ సమీపంలోని పార్కు స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. పార్కులో గడ్డి మొక్కలు పెరగడంతో శుభ్రం చేయించామన్నారు. పిల్లలు, యువకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేసుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేస్తామన్నారు. రాప్తాడులోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయం నుంచి రోడ్డు, వంకలో బ్రిడ్జితోపాటు చెక్ డ్యాం నిర్మించేందుకు దాదాపు రూ.6కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి, గంజి రాముడు, మాన్లుకోసే కేశవ, సాకే జయరాముడు, తెలుగు యువత అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, హంపాపురం జయప్ప,జూటూరు రామకృష్ణ, తలారి నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్లు తలారి శివ నాగభూషణం, డీలర్ నరేంద్ర, సాకే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది రామ్మూర్తి మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన న్యాయవాది రామ్మూర్తి వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడం తో కుటుంబ సభ్యులు బెంగ ళూరు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నివాళి అర్పించారు. నోటరీ రామ్మూర్తిగా పేరుగాంచిన న్యాయవాది అనారోగ్యంతో మృతి చెందటం పట్ల పలువురు విచారణ వ్యక్తం చేశారు. రామ్మూర్తి మృతి దళితులకు పేదలకు తీరని లోటని ఆవేదన చెందారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి

విశాలాంధ్ర-శింగనమల: సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని తరిమెల గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ సచివాలయ పరిసర ప్రాంతాలు, కార్యాలయాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ నిర్దీత సమయంలో కార్యాలయమునకు హాజరుకావాలన్నారు.

6న గుంతకల్లో జీ తెలుగు తారల సందడి

విశాలాంధ్ర-అనంతపురం: జీ తెలుగు సీరియల్స్ ముక్కుపుడక, జగద్ధాత్రి, సూర్య కాంతం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య కోలాహలంగా జరిగిన కార్యక్రమం 'ముక్కుపుడక మహారాణి వర్సెస్ మెగా జగద్ధాత్రి' ఈనెల 6న మధ్యా హ్నం 1:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్ లాస్య వ్యాఖ్యాతగావ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచిందన్నారు. జీ తెలుగుప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న ముక్కుపుడక, జగద్ధాత్రి, సూర్యకాంతం సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారిసంతోషంలో పాలుపంచుకున్నారన్నారు. నటీనటుల అదిరిపోయే ఎంట్రీతో ఆరంభమైన కార్యక్రమంకోలాహలంగా సాగిందన్నారు. జీ తెలుగు తారలు, అభిమానులతో సంగ్రామంలా సాగిన ఈ కార్యక్రమానికిమహిళా క్రికెటర్ హరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగద్ధాత్రి సీరియల్ టీమ్ హరితకుక్రికెట్ బ్యాట్ను బహుకరించి సన్మానించిందన్నారు.

ఎడ్లబండి పై నుండి పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-కనేకల్లు టౌన్: శుక్రవారం కనేకల్ గ్రామంలో విషాదకర ఘటన జరిగినది. కనేకల్ గ్రామంలో నివసించు రైతు ఎర్రి స్వామికి శారదమ్మ దంపతులకు కలిగిన కుమారుడు జస్వంత్(06) బాలుడు మృతి చెందాడు. స్థానికుల మేరకు వివరాలు తెలువగా దసరా సెలవులు కావడంతో జశ్వంత్ తండ్రితో పాటు శుక్రవారం ఉదయం ఎద్దుల బండి పైన తండ్రితో పాటు తను కూడా పొలానికి వెళుతుండగా అకస్మాత్తుగా బండి మీద నుంచి క్రింద పడ్డాడు. బాలుడు క్రింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అది చూసిన వెంటనే తండ్రి వెంటనే బాలుడిని తీసుకొని కనేకల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాలుడు జస్వంత్ మృతి చెందగా తల్లిదండ్రులు బంధువులు అంతా విషాదంతో మునిగిపోయారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్టు-బంగారు ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర-రాప్తాడు: దొంగతనాల్లో పేరు మోసిన అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి రూ.3,20,000 విలువ చేసే 62.7గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం రాప్తాడు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ చదువుకున్న నిందితుడు గంగన్న శివరాజు అలియాస్ శివ (32)ది గౌరిబిదనూరు తాలూకానగరగిరి కాగా చెందిన ఇతను శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి లోని పిల్లిగుండ్ల కాలనీలో నివాసం ఉంటూ శరీరం అప్పులకు సంబంధించిన నూనెల వ్యాపారం చేసుకునేవాడు. ఇతను మరొకరితో కలసి మోటార్ సైకిల్‌పై వెళ్తూ ఒక్కరు మాత్రమే ఇంట్లోకి వెళ్లి మరొకరు బయట మోటార్ సైకిల్‌లో ఉంటూ ఒంటరిగా ఉన్న వృద్ధులను ఎంపిక చేసుకుని అనారోగ్యంతో బాధపడే వారికి కేరళ ఆయుర్వేద వైద్యం ఉచితంగా చేస్తామని, వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్నట్లు వారితో నమ్మబలికేవాడన్నారు.వారికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా చేకూరుస్తామని చెబుతూ గత నెల 30న అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లికి చెందిన శివరామనాయుడు అనే వ్యక్తి పెరాలసిస్ వ్యాధితో బాధపడుతుండడంతో అతనికి కేరళ ఆయుర్వేద వైద్యం ద్వారా ఉచితంగా న్యాయం చేస్తానని, శివరామ నాయుడు భార్య రామలక్ష్మి (65)కి మాయ మాటలు చెప్పి ఆమె మెడలోని 52.7 గ్రాముల రెండు పొరలు కలిగిన బంగారు మాంగల్యం గొలుసుతోపాటు చెవి కమ్మలు దొంగలించుకుని మోటార్ సైకిల్‌పై పారిపోయాడన్నారు. గతేడాది డిసెంబర్ 28న మడకశిర మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన హనుమక్క (70) అను ఆమెతో గంగన్న శివరాజు ఆర్డిటి సంస్థ నుంచి వచ్చినట్లు పరిచయం చేసుకొని ఆమెకు నిత్యవసర వస్తువులు ఉచితంగా ఇస్తానని చెప్పి ఆమె దృష్టిమరల్చి 12 గ్రాముల బంగారు నగలు దొంగలించికెళ్లాడన్నారు.ఈ రెండు కేసులలో 60.7 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ చేశామన్నారు. నిందితులపై ఇప్పటికే రెండు దొంగతనాల కేసులు ఉన్నాయన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డిఎస్పి సిబ్బంది, ఇటుకులపల్లి ఎస్సై విజయ్ కుమార్, తన సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి దొంగతనం జరిగిన మూడు రోజుల్లోనే పక్కా సమాచారంతో అనంత రూరల్ మండలం ఉప్పరపల్లిలోని పంగల్ రోడ్డు వద్ద ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసిందన్నారు. రెండు జిల్లాల్లోనూ దొంగ తనాలకు పాల్పడిన గంగన్న, శివరాజును అరెస్టు చేసి ఆభరణాలు స్వాధీనం చేసుకున్న ఇటుకులపల్లి పోలీసులను ఎస్పీ జగదీష్ అభినందించారు.

అనంత ప్రజల హృదయాల్లో..సిఎంఆర్

అలరించిన సినీనటి నభానటేష్..పాయల్ రాజ్ పుత్

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: అనంతపురం పట్టణంలోని సీఎంఆర్ 36వ నూతన షాపింగ్ మాల్ను ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ.. నిత్య కరువు కాటకాలతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో తక్కువ ధరకే.. నాణ్యమైన పట్టు వస్త్రాలు,చీరలు , చుడీదార్స్ ,గాగ్రాస్ ,ఉమెన్స్ వేర్ ,మెన్స్వేర్ ,కిడ్స్ రెడీమేడ్స్ ,ఫుట్ వేర్ ను అందుబాటులోకి తీసుకువచ్చి అనంత జిల్లా ప్రజల హృదయాలను సీఎంఆర్ గెలుచుకుందని పేర్కొన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. దసరా పండుగ వేల అనంతలో.. సిఎంఆర్ షాపింగ్ మాల్ లో తక్కువ ధరకే ప్రతి ఒక్కరికి దుస్తులు అందుబాటులోకి తెచ్చారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎంఆర్ చైర్మన్ ఎం .వెంకటరమణ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో 36వ బ్రాంచ్ ను ప్రారంభించామని.. నాణ్యమైన అతి తక్కువ ధరలకే.. ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా.. తక్కువ ధరకే కొత్తదనంతో దుస్తులును నిరంతరం అందుబాటులో సిఎంఆర్ షాపింగ్ మాల్ లో ఉంటాయన్నారు. త్వరలో కర్నూల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపకల్పన చేశామన్నారు. వినియోగదారుల ఆసక్తికి తగ్గట్టుగా నిరంతరం అన్వేషణ చేపడుతూ.. సరికొత్తగా దుస్తులు తీసుకువస్తూ ప్రజల విశ్వసనీయతను , నమ్మకానికి దృఢ సంకల్పానికి మారుపేరుగా.. నిలుస్తూ ఉన్నామన్నారు. సామాజిక సేవ స్ఫూర్తిగా వరద ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలకు 50 లక్షలు చొప్పున ఏపీ, తెలంగాణకు అందించామన్నారు. అలరించిన సినీనటి నభానటేష్, పాయల్ రాజ్ పుత్ సినీ నటిమనులు నభానటేష్, పాయల్ రాజ్ పుత్ తో సిఎంఆర్ షాపింగ్ మాల్ లో అలరించారు. యువత పెద్ద ఎత్తున రావడంతో పోలీసు భద్రత నడుమున.. కాసేపు యువతతో ముచ్చటించారు. సిఎంఆర్ షాపింగ్‌మాల్‌లో.. ప్రతి కుటుంబ సభ్యులు. నూతన వస్త్రాలు. డిస్కౌంట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలుతో ఆ ప్రాంగణం అంతా అందరినీ అలరించాయి.

సొసైటీ లోగో ఆవిష్కరిస్తున్న కలెక్టర్

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా లిబర్టీ ఎడ్యు కషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ నూతన లోగోను ఆవిష్కరించారు. లిబర్టీ ఎడ్యు కేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు బి . కుళ్ళాయప్ప కి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు, గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు ఎడ్యుకేషన్ సొసైటీద్వారా సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, మాజీ సభ్యులు ఎస్.కె తిరుపాల్ ఎస్సీ ఎస్టీ ఫోరమ్ రాష్ట్ర నాయకులు మీనుగ రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు లింగమయ్యలు పాల్గొన్నారు.

కిరాణా షాప్‌లో రూ.4 లక్షల దొంగతనం

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక గవి మఠం ప్రాంతంలో రామాంజనేయులు అనే కిరాణా షాప్ నిర్వాహకుడు షాప్ లో గురువారం రాత్రి దొంగలు షాప్ లో ఉన్న నాలుగు లక్షల రూపాయలు దొంగలించారు. మరో మూడు షాపుల్లో కూడా దొంగతనానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ సంఘటనపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-అనంతపురం: రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. విజయవాడ నగరం, బి.ఆర్.టి.ఎస్ రోడ్ లోని సత్యనారాయణపురంలో ఉన్న ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రెనింగ్ సెంటర్ (ఈ.టి.టి.సి)లో శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ సభ్యుల సమావేశంలో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనంత జిల్లాలో రైల్వే పైన, గుంతకల్ డివిజన్ పైన అనేక సమస్యలను ఈ సమావేశంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ లో రైల్వేని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఏ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించలేదని, అనేక సమస్యలను గత ప్రభుత్వం తీర్చలేక పోయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రైల్వే పనులను, సమస్యలను పరిష్కరిస్తామని, ఎన్డీఏ ప్రభుత్వంలో అందరు భాగస్వామ్యంతో రైల్వే పనులను పూర్తి చేస్తామని తెలియజేశారు. అనంతపురం జిల్లా గుంతకల్ డివిజన్ విజయవాడ తర్వాత, డివిజన్ అభివృద్ధి అవుతోందని, డివిజన్లోని అనేక సమస్యలను ఈ సందర్భంగా రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజలందరికీ సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్యాసింజర్ రైళ్లను నడపాలని, అలాగే ఉన్న ప్యాసింజర్ రైళ్లకు మూడు నాలుగు బోగీలను అనుసంధానం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మచిలీపట్నం నుంచి అనంతపురం మీదుగా బెంగళూరుకు నడుస్తున్న కొండవీడు ఎక్స్ప్రెస్ ని ప్రతిరోజు నడపాలని కోరారు. బెంగళూరు నుంచి పుట్టపర్తి వరకు ఉన్న ప్యాసింజర్ ను అనంతపూర్ కి అతి త్వరగా నడపాలన్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీకి నడుపుతున్న రాజధాని ఎక్స్ప్రెస్ ని అనంతపురంలో స్టాపింగ్ ఇవ్వాలని కోరారు. బెంగళూరు నుంచి కాచిగూడ కి నడుపుతున్న వందే భారత్ ను హిందూపూర్ లో స్టాపింగ్ ఇవ్వాలన్నారు. గుంతకల్ డివిజన్ నందు అండర్ ప్రాసెస్ త్వరగా పూర్తి చేయాలన్నారు. అనేక రైల్వే స్టాపింగ్స్ అవసరం ఉన్న చోట రిప్రజెంటేషన్ ద్వారా అనేక రైల్వే సమస్యలు ఈ సమావేశంలో రైల్వే ఉన్నత అధికారులకు తెలియజేశారు. రైల్వే ప్రొటెక్షన్ లో భాగంగా మహిళలు మరియు ప్యాసింజర్స్ తమ గమ్యస్థానం చేరేవరకు రైల్వేలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. రైల్వేకి సంబంధించినటువంటి నిర్మాణాలు పూర్తి నిధులను ఇప్పించాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ లు - సీఎం రమేష్ ఆధ్వర్యంలో కృషి చేస్తారని తెలియజేశారు. ఈ ప్రభుత్వంలో రైల్వేల అనేక సమస్యలను, ఉన్నత అధికారులకు తెలియజేసి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ సమావేశంలో బెజవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లలోని ఎంపీలు, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులు, డిజిఎంలు, అధికారులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్సై ధరణి బాబు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ ఎస్సైగా ధరణి బాబు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా తనకల్లు మండలం నుంచి తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. గతంలో తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్లోలో ధరణి బాబు ఎస్సైగా విధులు నిర్వహించారు.

ఎస్సైని సత్కరించిన సీపీఐ పట్టణ కార్యదర్శి

నూతన ఎస్సైగా ధరణి బాబు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఎస్సై ధరణి బాబుకు శాలువా కప్పి పూలమాలవేసి, స్వీట్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు ఏఐటియుసి నాయకులు ఉమా గౌడ్, రవి పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిద్దాం.. వ్యాధులను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాల్ గ్రామం లో ఫ్రైడే డ్రైడే పైన శుక్ర వారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దోమ కుట్టకూడదు, దోమ పుట్టకూడదు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య భద్రత వాతావరణం మార్పు వల్ల వచ్చే దగ్గు జలుబు ఫ్లూ లాంటి వ్యాధులు డెంగీ, మలేరియా, చికున్ గున్యా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి శుక్రవారం ఇంటిలోని డ్రమ్ములు, పూలకుండీలు ,కూలర్స్ లోని నీళ్ళు నిలువ లేకుండా క్లీన్ చేసుకోవాలి అని చూచించటం జరిగింది. అటెండ్ సి హెచ్ ఓ నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు శశికళ, రమాదేవి, గోవర్ధన్, ఆశ కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి, హరిత, లక్ష్మి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాప్తాడు ఎంపీడీఓగా విజయలక్ష్మి

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు మండల ఎంపీడీఓగా విజయలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సాల్మన్ బుక్కరాయసముద్రం బదిలీ అయ్యారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు. మండల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అధికారులు, అనధికారులు, టీడీపీ నాయకులు ఎంపీడీఓకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ -పంట నమోదు పై పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-శింగనమల: జిల్లా జాయింట్ కలెక్టర్ శింగనమల మండలంలో ఖరీఫ్ 2024 సీజన్ లో నమోదు అయిన ఈ-పంట వివరాలను క్షేత్ర స్థాయి లో జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా శింగనమల రెవెన్యూ గ్రామంలో ని 425/9 సర్వే నెంబర్ లోని మామిడి తోటను, సోదనపల్లి రెవెన్యూ గ్రామంలోని 268/2, 289-2 వరి పంట ను, కల్లుమడి గ్రామంలో ని వరి పొలాలను వెరిఫై చేసి ఆయా రైతులతో వారు సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగులర్) శ్రీ.ఎం . వెంకట రాముడు , మండల తహసీల్దార్ బ్రహ్మయ్య ,మండల వ్యవసాయ అధికారి ఎన్ . అన్వేష్ కుమార్ , హార్టికల్చర్ అధికారిణి శైలజ ,ఆయా రెవెన్యూ గ్రామాల వీఆర్వోలు , ఏ ఈ ఓ లు, ఎంపీఈవోలు, విహెచ్ఎలు ,సర్వేయర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ..ఎంసీఏ కోర్సులకు తక్షణ చేరికలు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసీఏ , ఎంబీఏ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు డైరెక్టర్ అడ్మిషన్ ఆచార్య ఆర్. కిరణ్మయి తెలిపారు. మిగిలిన కన్వీనర్ సీట్లలో ఈనెల 7 న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఐసెట్లో లో అర్హత సాధించడంతో పాటు, డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు అర్హులని, ఇంతవరకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోకుండా ఉండే విద్యార్థులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులని. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఫీజురీయియంబర్స్ మెంట్ కు అనర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, జిరాక్స్ కాపీలను తీసుకొని అడ్మిషన్స్ కార్యాలయానికి రావాలని సూచించారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని 30 వార్డ్ లో శుక్రవారం 30వ వార్డు కౌన్సి లర్ కొత్తపల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో వార్డులోని మురికి కాల్వలలో చెత్త తీసివేయడం, వర్షపు నీరు నిల్వ ఉన్న చోట వర్షపు నీరు తొలగించడం, రోడ్లు ఊడ్చడం తదితర పారిశుద్ధ్య పనులు చేయించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని ప్రజలంతా బాధ్యతగా మురికి కాల్వలలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకూడదన్నారు. అలాగే తమ ఇంటి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్ధ్యతపై ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తే చెత్త రహిత కాలనీగా ఉంటుందని, దీంతో కాలనీలో ప్రజలమంతా ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-గుత్తి: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శుక్రవారం ప్రభాకర్ నాయక్ బాధ్యతలు ఎంపీడీవో కార్యాలయంలో స్వీకరించారు. గతంలో పామిడి మండలం ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై గుత్తికి వచ్చారు. ఆయనకు ఈవో ఆర్డీ శివాజీ రెడ్డి కార్యాలయ సిబ్బంది అబ్దుల్ తదితరులు పూలమాలవేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు,సచివాలయసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 05, అక్టోబరు 2024

జర్నలిస్టుల సంక్షేమానికి చేయూతనివ్వండి-ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ విజ్ఞప్తి



విశాలాంధ్ర బ్యూరో-శ్రీసత్యసాయి : ప్రభు త్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ చైతన్యం కోసం పాటు పడుతున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు అన్ని విధాల చేయూతనం దించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పుట్టపర్తి గణేష్ సర్కిల్లోని షాదీమహల్లో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునే దిశగా భవిష్యత్ ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. జర్నలిస్టుల వృతినైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టపర్తిలో ప్రెస్ క్లబ్, పక్కాగృహాల నిర్మాణం, జర్నలిస్టుల సంక్షేమ నిధి, పిల్లలకు కార్పొరేటు, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య తదితర అంశాలు ఇటీవల జరిగిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు మాట్లాడుతూ జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం సమైక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ కమిటీల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి చేస్తామన్నారు. సమావేశం అనంతరం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా ఎస్పీ రత్న, శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే.రత్నాకర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి సన్మానించారు. జర్నలిస్టులకు ఇళ్ళనిర్మాణం, ప్రెస్ క్లబ్ నిర్మాణం, జర్నలిస్టులపై అక్రమ కేసుల నమోదు తదితర అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్, ఎస్పీ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు జయనందన్‌రెడ్డి, రమణ, ఈశ్వర్, ఎలక్ట్రానిక్‌మీడియా జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామాంజనేయులు, సభ్యులు పాల్గొన్నారు.

చేనేత జౌళిశాఖ మంత్రి చేనేత పరిశ్రమపై స్పందించాలి

అధికారులు బదిలీలతో సమస్య పరిష్కారం కాదు
సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ముసుగు మధు
చేనేత కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత పరిశ్రమపై చేనేత జోలి శాఖ మంత్రి సవిత స్పందించాలని, అధికారులు బదిలీలతో సమస్య పరిష్కారం కాదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణలు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీవోస్‌లో చేనేత కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. అనంతరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ మాట్లాడుతూ ధర్మవరంలో చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్‌చట్టాన్ని ఉల్లంఘించి, విచ్చలవిడిగా పవర్‌లూమ్స్‌లో పట్టు చీరలు తయారు చేస్తున్నారని మండిపడ్డారు. కానీ రిజర్వేషన్ చట్టాన్ని కాపాడాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి, చేనేత కార్మికుల కష్టానికి శాపంగా మారుతుండడం దారుణమన్నారు. ఇప్పటికే పట్టణంలో చేనేత కార్మికులు గిట్టుబాటు ధరలు లేక పెరిగిన ధరలతో కుటుంబాన్ని పోషించ లేక పురుగుల మందుతాగి, ఉరేసుకొని ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకర మన్నారు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం ఎలా బతకాలో అధికారులు, ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆత్మహత్యలన్నీ కూడా జౌళి శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ నిఘా వైఫల్యమే అని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే పట్టణంలో ఒకే భవనంలో 100 నుంచి 200 వరకు లూమ్స్ మగ్గాలు నడుపుతున్నారంటే, సంబంధిత అధికార యంత్రాంగం ఎంత వరకు వైలేషన్ జరగకుండా అడ్డుకుంటున్నారని వారు సూటిగా ప్రశ్నించారు. ఇప్పటివరకు పట్టణంలో చేనేత బకాసులను వదిలి, ఒకటి రెండు మగ్గాలు నేస్తున్న యజమానులపై కేసులు పెట్టి, తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారే తప్ప, చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు కానివ్వకుండా అడ్డుకుంటున్న వారిపై ఎలాంటికేసులు నమోదు చేయక పోవడంపై అధికారులు శీతకన్ను చూపిస్తున్నారనేది దీనికి నిలువెత్తు నిదర్శనమన్నారు. పవర్ లూమ్స్ మగ్గాల నుండి చేనేత పరిశ్రమను కాపాడాలని, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ ధర్మవరంలో ఏర్పాటు, ఇప్పటికే జెఆర్ సిల్క్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఒక పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి వందల పవర్ లూమ్స్‌మగ్గాలు ఏర్పాటు, పవర్ లూమ్స్ లో ఫీవర్ టు ఫ్యూర్ యదేచ్ఛగా నడుపుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుపోవడం అధికారులు చేతివాటం కనపడుతుంది అని దుయ్యబట్టారు. అదేవిధంగా 2019 లేబర్ యాక్ట్ అమలు చేయలేదు అని, ఇప్పటికైనా చేనేత జౌళిశాఖ మంత్రి వర్యులు సవిత తగు చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే నేతన్న నేస్తం 24 వేల నుంచి 36 వేల రూపాయలు వెంటనే అమలు చేసి, చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా అధ్యక్షులు పూల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఏఐటిసి జిల్లా నాయకులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు చట్టా రవి,, పట్టణ కార్యదర్శి రవికుమార్, రమణ, వెంకటస్వామి, ఆదినారాయణ, హరి, దేవ, పాలగిరి శ్రీధర్, శ్రీనివాసులు, సురేష్, బాల రంగయ్య, అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.ల

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజేష్

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా రాజేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై పెనుకొండ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతల స్వీకరణ అనంతరం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై రాజేష్ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

విశాలాంధ్ర-రొద్దం: మండల ప్రజా పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా ఎల్. రాంకుమార్ శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శిగా ఏ.గోవిందప్ప కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

పలువురికి సన్మానం,వీడ్కోలు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సూపరిటెండెంట్‌గా రమణ బాధ్యతలు స్వీకరించారు. బదిలీ అయిన సూపరిటెండెంట్ రామ్మూర్తికి కోడూరు పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్, నాగేంద్ర కొడికొండ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ప్రభుదాస్ సోమగట్ట పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు, వీరికి టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సచివాలయ సిబ్బంది ఎం.అరవింద్‌రెడ్డి, సి.రామాంజనేయులు, సి.విశ్వనాథప్ప, మంజునాథ, షామీర్, మారుతి, షాహిల్, నజముద్దీన్, రామకృష్ణ ఆయా సచివాల సిబ్బంది ఘనంగా సన్మానాలు చేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-అగళి: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి శనివారం మండలంలో పర్యటిస్తున్నట్లు జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, బీసీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, కెంచుయాదవ్‌లు శుక్రవారం తెలిపారు. మండలంలోని తోలుత మధుడిలో ఆర్డీటీ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఆర్.జీ.పల్లిలోని గ్రామ సచివాలయాన్ని సందర్శిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, కూటమి అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వారు తెలిపారు.

విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, ట్రైమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రిటైల్ వృత్తివిద్యపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్తులో ఏపి రంగాల్లో రాణించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇకపై భవిష్యత్తును మలుచుకునేందుకు అవసరమైన సలహాలను సూచనలను అందించారు. ప్రధాన ఉపాధ్యాయుడు గోవిందప్ప, ఉపాధ్యాయురాలు సుష్మ,, విద్యార్థులు అభి,ఈరేష్,నాగరాజు, నందకిషోర్,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మీదేవిగా అమ్మవారు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్లలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారు దసరా మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు ఉదయం నుండి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఇంటర్నషిప్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 సాధారణ బడ్జెట్లో పిఎం ఇంటర్న షిప్ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు, ఈకార్యక్రమం ఈనెల 3 గురువారం నుంచి. ఈ పథకాన్ని ప్రారంభించారు. చిలమత్తూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు సమగ్ర శిక్షణ పొందేందుకు ప్రిజం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జీసీడీవో సంపూర్ణ, మండల విద్యాధికారి-2 సాల్మన్‌రాజు, వొకేషనల్ కోఆర్డినేటర్ రఘు, వొకేషనల్ ట్రైనర్ మోహన రెడ్డి, జ్యోతి విద్యార్థులకు వివరించి తగు సూచనలు చేశారు. దేశంలోని టాప్ 500 కంపెనీల్లో కోటి మంది యువతకు ఇంటర్నషిప్ అవకాశాలు కల్పించడమే ఈస్కీమ్ లక్ష్యమన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నరేష్ శుక్రవారం తనయొక్క బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మర్యాద పూర్వకంగా ఆయన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుండి అమావాస్య ఒక్కపొద్దులు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని తుమ్మల కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి అమావాస్య ఒక్క పొద్దులు శనివారం నుండి ప్రారంభం అవుతున్నాయని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చింతా శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి విచ్చేయు భక్తులకు మంచినీరు, భోజనం సౌకర్యాలు కల్పించామన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకోలేని భక్తులు తుమ్మలయ్య కొండనే తిరుమలకొండగా భావించి ఇక్కడే తమ యొక్క మొక్కులు తీర్చుకొనే ఆనవాయితి కొన్నేళ్లుగా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంతో పాటు కర్ణాటక రాష్ట్రంలో చిక్బల్లాపూర్ బాగేపల్లి, పావగడ తదితర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారని ఆలయ సభ్యులు అశ్వర్థ కుమార్, రామాంజినేయులు, శ్రీనివాసులు , రామ చంద్ర , ఈశ్వర్య, సరళమ్మ,ఉమాపతిరెడ్డి, పూజారి రమణ తెలిపారు.

మహేశ్వర దేవిని గాయత్రి దేవిగా అలంకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: చంద్రగిరిలో వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠంలో వెలసిన మహేశ్వరి దేవిని శుక్రవారం గాయత్రి, అలంకారంలో పూజలు నిర్వహించారు. కలశారాధన, పుష్పాలంకరణ, చండీ హెూమం, కథ శ్రావణం, ఉయ్యాల సేవ, మహా మంగళహారతి, పూజల నిర్వహించి భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేశామని, శ్రీగిరి పీఠాధిపతి (దేవేంద్ర స్వామి) యోగి నాథ్ మహరాజ్ స్వామివారి తెలిపారు.

వ్యవసాయ కార్మికుల్ని, రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి-సీపీఐ



విశాలాంధ్ర-తాడిమర్రి: మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి వ్య.కా.స.జిల్లా సహాయ కార్యదర్శి కుళ్లాయప్ప అధ్యక్షత వహించారు. ఏపీ చేతివృత్తిదారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు చలపతి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారం ప్రతి పౌరునికి పని చేసే హక్కు అనుగుణంగా పని కల్పన చట్టబద్ధం చేస్తూ 2005లో కమ్యూనిస్టు పార్టీలో మద్దతుతో ఏర్పాటైన ఆనాటి యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రూపొందిందన్నారు. దీని ప్రకారం గ్రామీణ కూలీలకు ఏడాదికి 100 రోజులు పని కల్పన, కనీస వేతన చట్టాన్ని అనుసరించిన కూలి రేటు చెల్లించాలని, గ్రామాల్లో కూలి దొరకక ఇల్లు వదిలి పెట్టి గ్రామీణులు వలసలు వెళ్లకుండా ఉపాధి పనుల ద్వారా పల్లెల అభివృద్ధి కూడా సాధ్యమన్నారు. 99 శాతం కేంద్ర నిధుల ద్వారానే ఈ పథకం దేశవ్యాప్తంగా కొనసాగుతోందన్నారు. కేంద్రబడ్జెట్‌లో భారీగా కోతలు పెట్టడం.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడంతో ఈపథకం పనులు గ్రామీణ ప్రాంతాల్లో అరకొరగా మొదలు పెడుతున్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే బీజేపీ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అరకటవేములలో హెచ్.ఎల్.సి వంకను ఉపాధి హామీ పథకం ద్వారా పూడిక తీసి కంపచెట్లు తొలగించాలన్నారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమణ, ధర్మవరం సీపీఐ పట్టణ కార్యదర్శి రవి కుమార్, నాగభూషణ, సన్న పెద్దన్న, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి,తదితరులు పాల్గొన్నారు. నూతన వ్యవసాయ కార్మిక సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాసు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ నారాయణతో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్లో మానవతా సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల కు 35 మందికి పండ్లు పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి, డాక్టర్ ప్రియాంక, కార్యదర్శి మంజునాథ్, ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, కోశాధికారి చంద్రశేఖర్, డైరెక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు అందరూ కూడా తమ సహాయ సహకారాలు అందించాలని, గర్భిణీని మానసిక ఒత్తిడికి గురి కాకుండా చూసుకోవలసిన బాధ్యత కుటుంబ సభ్యులదేనని తెలిపారు. తదుపరి వైద్యులు తెలిపిన మేరకు ప్రతినెల ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, సంబంధిత ఇంజక్షన్లు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. డాక్టర్ సలహా సూచనలతో ప్రశాంతమైన జీవితమును కొనసాగించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకోవాలని తెలిపారు.

కమ్యూనికేషన్ ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు

విశాలాంధ్ర-ధర్మవరం: చదువుతోపాటు ప్రతి విద్యార్థికి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే ఎలాంటి రంగంలోనైనా ఉన్నత స్థితిలో నిలవగలుగుతారని వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు బెంగళూరుకు చెందిన టెక్నో హబ్ సొల్యూషన్స్ కంపెనీ వారిచే కళాశాల విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ , ప్లేస్మెంట్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి ప్రోగ్రామింగ్ పైనే దృష్టి పెట్టకుండా క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లం సాల్వింగ్ పై దృష్టి పెట్టినప్పుడే తాము అనుకున్న ఉద్యోగాలను సాధించగలరని వారు తెలిపారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ కంపెనీ గ్రామీణ విద్యార్థులకు వివిధ టెక్నాలజీల నందు ట్రైనింగ్ ఇచ్చి వారు త్వరగా తాము కోరుకున్న ఉద్యోగాలను సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు మండలాలపై సమగ్ర నివేదిక ఇవ్వండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : కరువు మండలాల సమగ్ర నివేదికను సమర్పించాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో సమీక్షిస్తూ రాష్ట్రంలోని జిల్లాల వారీగా లోటు వర్షపాతం నమోదైన కారణంగా పూర్తిగా పంటలు వేసుకోలేక పోయిన మండలాల్లో నుండి కరువు ప్రకటన నిబంధనల మేరకు ఆయా మండలాల ద్వారా ప్రతిపాదనలు సమర్పించ వలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి వై వి సుబ్బారావు, సిపిఓ విజయకుమార్, పద్మమ్మ, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీ ఎంఐపీ పిడిసుదర్శన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లికార్జున, భూగర్భ జల అధికారి మల్లికార్జునరావు, హెచ్ ఎన్ ఎస్ ఎస్ డి ఈ ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధల మధ్య దేవి శరన్నవ శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలోని టీచర్స్ కాలనీలో శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ప్రారంభ మయ్యాయి. ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం అమ్మవారు బ్రహ్మచారి నీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తాధులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు.సాలే వీధిలోని పుట్లమాంబదేవి ఆలయంలో ఆలయ కమిటీ దాతల సహకారంతో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు జరిగాయి. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాద పంపిణీ చేశారు. అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ గిర్రాజు ప్రసాద్, నగేష్, కోటమ్ రవి తదితరులు పాల్గొన్నారు. శివానగర్, కేశవ నగర్‌ల్లో వెలసిన శ్రీ విజయ చౌడేశ్వరిదేవి ఆలయంలో వేడుకలు ఆలయ కమిటీ, భక్తులు, దాతల సహాయ సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అమ్మవారు రెండవ రోజున రోజున ధనలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తపేటలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం, రాంనగర్ శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం, గాంధీనగర్‌లోని శ్రీచౌడేశ్వరి దేవి ఆలయాల్లో రెండోరోజు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తపేటలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు మీనాక్షిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు, అనిల్‌కుమార్ ఆచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఆలయ అభివృద్ధి కమిటీ, ట్రస్ట్ సభ్యులు మెటికల కుల్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబశివ, రంగా శ్రీనివాసులు, గుత్తి రామాంజనేయులు, నాగప్ప, సాగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.రామ్ నగర్‌లోని శ్రీ చౌడేశ్వరీ దేవి కట్టవద్ద గల శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో ఆలయ కమిటీ దాతల సహకారంతో ఘనంగా దసరా శరన్నవరాత్రుల వేడుకలు జరుపుకున్నారు. అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.అధ్యక్షులు రామకృష్ణ, పూజారి గంగా ప్రసాద్, బాలు పెద్ద వెంకటేష్ రంగయ్య వరదరాజులు, మారుతి కుమార్, చింత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.గాంధీనగర్‌లోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో 33 వ శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగం ఆదినారాయణ, కార్యదర్శి నీలూరి నారాయణస్వామి, కోశాధికారి లక్ష్మీ నరసింహులు, తదితర కమిటీ సభ్యులు భక్తాదులు పాల్గొన్నారు.బ్రాహ్మణ వీధిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శరణ్య రాత్రుల మహోత్సవ వేడుకలు ఈవో వెంకటేశులు, భక్తాదులు, అర్చకులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారు మెహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శాశ్వత వంశపారంపర్య ఉభయ దాతలు జగ్గా వంశీయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, భక్తులు నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీనివాస నగర్‌లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయములో అమ్మవారు కూర్మావతార అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చకులు రాజేష్ ఆచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి రమేష్ కుమార్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. స్థానిక సాలేవీధిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహా పోషకులుగా బిగ్గ ప్రతాప్, లావణ్య, బిగ్గ నారాయణస్వామి, సుమ వ్యవహరించారు. స్వకుల సాలే సమాజం, స్వకుల సాలే మహిళా మండలి, అంబా భవాని దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంబా భవాని ఆలయంలో అమ్మవారు సంతాన లక్ష్మీదేవిగానూ,యాదవి వీధిలో గాయత్రీ ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చక సంక్షేమ సంఘం, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, వేద మాత గాయత్రీ దేవి ఆలయ కమిటీ వారు నిర్వహించారు.వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న వేడుకల్లో భాగంగా ఉదయం అమ్మవారు పద్మావతి అలంకరణ సాయంత్రం ధనలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరి రమణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా కార్యదర్శి తబ్బల శ్రీనివాసులు కోశాధికారి పిన్ను అశోక్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస ప్రసాద్, అనుబంధ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీశాంతకళా చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయాభివృద్ధి సంఘ అధ్యక్షులు బంధనాథం వెంకటరమణ, ప్రధాన కార్య దర్శి రాధాకృష్ణ,కోశాధికారి వెంకటేశులు, సభ్యుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. లక్ష్మీ నగర్ రాజేంద్రనగర్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో ధనలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు.

ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-రామగిరి: గ్రామ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు ధర్మవరపు బాలాజీ పేర్కొన్నారు. పెద్దకొండాపురం పంచాయతీ చిన్న కొండాపురంలో ఫ్లోరైడ్ సమస్యతో కొన్నేళ్లుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పరిటాల రవీంద్ర ట్రస్టు నిధులతో ఫిల్టర్ వాటర్ నిర్మించారు. శుక్రవారం పాటిబండ ప్రభాకర్, ధర్మవరపు బాలాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ దాసరి సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామ, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్సై

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై లింగన్న నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం రూరల్ పోలీసు స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. జిల్లాపోలీస్ కార్యాలయంలోని ఎస్పీని రత్న మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. విధుల్లో అంకిత భావంతో పనిచేసి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను పెంచేలా చూడాలని ఎస్పీ సూచించారు. ఈసందర్భంగా ఎస్సై లింగన్న మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు సహకరించాలని కోరారు.

గాయత్రీ దేవి అలంకరణలో లేపాక్షి దుర్గమ్మ



విశాలాంధ్ర-లేపాక్షి: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి దేవాలయంలో శుక్రవారం గాయత్రి దేవి అలంకరణలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి సుప్రబాతసేవ, సప్తశతి పారాయణం. రుద్రాభిషేకం, చక్రార్చన విశేషపూజా అలంకరణలు. నీరాజం, అష్టవధానసేవ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో పూజలకు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. అన్నదానం నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని చైర్మన్ తెలిపారు. దేవాదాయ శాఖఇన్సెపెక్టర్, ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాధితునికి మంత్రి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-పెనుకొండ: రొద్దం మండల పరిధిలోని లోచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీరాములు నెల రోజుల క్రితం ఆటో ప్రమాదానికి గురై చికిత్స నిమిత్తం బెంగళూరులోని సెయింట్ జాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక అవసరాల దృష్ట్యా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కార్యకర్తలను కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ప్రమాదం జరిగిన శ్రీరామునికి మంచి వైద్యం అందించాలానే ఉద్దేశంతో శుక్రవారం స్థానిక నాయకులతో రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మాజీ సర్పంచ్ హనుమంతరాయుడు, నాయకుల కలసి మంత్రి చేసిన సహాయాన్ని బెంగళూరుకు వెళ్లి అందజేశారు.

శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన

విశాలాంధ్ర-బుక్కపట్నం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సైన్స్ అండ్ రిలీజియన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా తొగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని శాస్త్రీయవిజ్ఞానం నాణ్యత ప్రమాణాలు, జీవన ప్రమాణాలతో కలిగే ఉపయోగాలు, విశిష్టతను తెలుసుకొని శాస్త్రీయపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మక్బూల్ హుస్సేన్, అధ్యాపకులు దస్తగిరి, ఓబులేసు,శ్రీనివాసులు, భాస్కర్ నాయక్ గంగరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-అమడగూరు: మండల మాజీ జెడ్పీటిసి, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి రాజకీయ అంశాలపై చర్చించి, నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని మంత్రిని స్పందించిన మంత్రి సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపు కోసం ఎంతో కృషి చేసినందుకు ఆయనను లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. టీ.యన్. యస్. యఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, తెలుగు యువత నాయకులు నాగేంద్ర రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రమోహన్, టీ.యన్.టీ.యూ.సీ నాయకు లు స్టూడియో మూర్తి, ఐ. టీడీపీ అధ్యక్షులు అంగజాల శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు అదెప్ప తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్ రూ.27,080ల స్వాధీనం

విశాలాంధ్ర-గుడిబండ: మండలం పరిధిలోని దాసరపల్లి పొలిమేరలో శుక్రవారం ఉదయం బహిరంగ ప్రదేశాలలో కొంత మంది పేకాట రాయుళ్లు పేకాట స్థావరాలు ఏర్పరచుకుని పేకాట ఆడుతుండగా సమాచారం అందుకున్న సిఐ రాజ్ కుమార్ గుడిబండ ఏ.ఎస్ఐ చంద్రశేఖర్ వారి సిబ్బంది పేకాట స్థావరాలపై దాడి నిర్వహించారు.పోలీసుల దాడి నుండి ఏడుగురు తప్పించుకొని పోగా నలుగురు పట్టు పడ్డారు వారి నుండి 27,080 రూపాయలను మూడు ద్విచక్ర వాహనాలను 5 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని 11 మంది పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే గ్రామాలలో మట్కా,పేకాట, అక్రమమద్యం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ప్రత్యేక నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు ఉంటాయని సి.ఐ రాజ్ కుమార్ హెచ్చరించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 05, అక్టోబర్ 2024

అమరవీరుడు గూళ్యపాళ్యం హంపన్నకు ఘన నివాళి

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో సర్ థామస్ మన్రోసత్రం వద్ద గల అమరవీరుడు త్యాగశీలి గూళ్యపాళ్యం హంపన్న 131వ వర్ధంతి వేడుకలు హంపన్న కమిటీ ఆధ్వర్యంలో ఇస్మాయిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుత్తి చైర్మన్ వన్నూర్, వైఎస్ఆర్సిపి గుత్తి పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, యువ నాయకుడు షఫీ పాల్గొని ముందుగా హంపన్న సమాధికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ దేశాన్ని ఆంగ్లేయులు పరిపాలిస్తున్నపుడు తన కళ్ళ ఎదుట జరిగిన ఆంగ్ల సిఫాయిల అకృత్యాన్ని ఎదుర్కొని నిలబడి పంట పొలాలలో రైతు కూలీ మహిళల మానప్రాణాలను కాపాడిన మహనీయుడు హంపన్న క్రీ.శ. 1893 సంవత్సరంలో అక్టోబర్ 4న సంఘటన ఆంగ్లేయుల సైనికదళం బళ్ళారి నుండి సికింద్రాబాదుకు వెళ్తూ మార్గమధ్యంలో గుంతకల్లు రైల్వేస్టేషన్ సమీపంలో విడిదిలో భాగంగా సిపాయిలు, గుంతకల్లు ఉరవకొండ రోడ్డు వెంట విహరిస్తు వుండగా జొన్న పొలాలలో పని చేసుకొంటున్న కొంతమంది స్త్రీలను చూసి వారిని బలాత్కరించబోయారు ఆ సిపాయిల బారి నుండి తప్పించి స్త్రీల మాన ప్రాణ సంరక్షణ కోసం అక్కడ సమీపంలో ఉన్న రైల్వే గేటు వద్దకు వచ్చి, అక్కడ గేటు కీపరుగా విధులు నిర్వహిస్తున్న హంపన్నను సిఫాయిల బారి నుండి మమ్మల్ని కాపాడమని ప్రాధేయపడినారు. అపుడు హంపన్న వారిని అక్కడే వున్న రైల్వే షెడ్డులోనికి పంపి గడియవేసుకోమన్నాడు. వెంటబడి వచ్చిన సిఫాయిలు ఆ స్త్రీలు రైల్వే షెడ్డులోవున్నా తెలుసుకొని షెడ్డు తలుపులను వగలగొట్టేందుకు సిద్ధమైనారు. అది చూసి హంపన్న భరించలేక తనకందుబాటులో వున్న ఎదురు బుంగను తీసుకొని వారిపై తిరుగబడి పోరాడినాడు.ఆ సిఫాయిలలో ఒకడైన ఆఫ్ అనబడే ఆంగ్ల సిఫాయి తన వద్ద వున్న తుపాకితో హంపన్నను కాల్చగా హంపన్న అక్కడికక్కడే గట్టిగా అరుస్తు కిందబడిపోయాడు. హంపన్న కేకలకు అక్కడ సమీపంలోని ప్రజలు అక్కడికి చేరుకోవడంతో ఆంగ్ల సిఫాయిలు పరారయ్యారు. మహిళల మాన ప్రాణాలను కాపాడేందుకు తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సిఫాయిలను ఎదుర్కొన్న హంపన్నను చికిత్స నిమిత్తం గుత్తి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కన్నుమూశాడు. అతని మృత దేహాన్ని పట్టణమంతా ఊరేగింపుతో సర్ థామస్ మన్రో సత్రం వద్ద ఏడవ జాతీయ రహదారి పక్కన ఖననం చేయడం జరిగిందని వివరిం చారు. హంపన్న ఘాట్ అభివృద్ధి కమిటీ సభ్యులు జిలాన్, ప్రసాద్, కళాకారుదు రామదాసు, అంజన ప్రసాద్, సీనా, వరిగడ్డి షేక్షావలి, రఫీ, నిజాముద్దీన్ ప్రజలు,రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సమావేశంలో రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత

విశాలాంధ్ర-రొళ్ల: అంతర్జాతీయ సంస్థ అయినా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డిజైనర్స్ టాక్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు మనలో ఒకరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా 1996 నుండి 2024 వరకు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కే.హరిప్రసాద్ సమావేశంలో పాల్గొన్నారు. గురువారం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన అంతర్జాతీయ సదస్సులో వారిని పలు రకాల ప్రశ్నలతో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ,విద్యా చైతన్య బోధన ఉచిత బోధనోపకరణాలతో వినూత్నమైన పిల్లల విద్యాభివృద్ధికి గత 28 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సమాజంలో బడిని భాగస్వామ్యంగా తీసుకొని వెళ్ళినప్పుడే తల్లిదండ్రుల కమిటీల ద్వారా ఉపాధ్యాయుల శిక్షణలతో అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సాధ్యపడుతుందని హరిప్రసాద్ తెలిపారు.పాఠశాలలో విద్యార్థులకు కవితలు ద్వారా రచనల ద్వారా పాటల ద్వారా బోదించ చేయవచ్చని తద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో అనేక రకాలైన మంచి ఫలితాలు వస్తాయని వారు వివరించారు.అంతర్జాతీయ సదస్సులో తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల సహకారంతో అధికారుల సహకారంతో పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయవచ్చని వివరించగా అంతర్జాతీయ సభ్యులైన ఇంపాక్ట్ వారు ప్రత్యేకంగా హరిప్రసాద్ గారిని అభినందించారు.

వరద బాధితులకు ప్రైవేట్ పాఠశాలల విరాళం

విశాలాంధ్ర-గుడిబండ: ఇటీవల సంభవించిన విజయవాడ వరద బాధితుల కోసం అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం తరవున ముఖ్య మంత్రి సహాయ నిధికి రూ.5 లక్షలను అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నారా చంద్రబాబు నాయుడును కలసి రూ.5 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న తరహా ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ఎడిపిఎస్ఎ సిఆర్ఓ రవి చంద్రరెడ్డి, జనరల్ సెక్రటరీ కె రమణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, నగర అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుడిబండ చిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యలక్ష్మి అలంకరణలో ఉద్భవ మహాలక్ష్మి

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరవ కొండ మండలం పెన్న హెూబిలంలో స్వయంభువుగా వెలసిన శ్రీ ఉద్భవ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్స వాలు ఘనంగా జరుగు తున్నాయి. రెండవ రోజు శుక్రవారం అమ్మవారు ధాన్యలక్ష్మీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామునుండే అర్చకులు అమ్మవారికి తిరుమంజన అభిషేకం, శ్రీచక్ర అర్చన, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

టీటీడీ పవిత్రతను కాపాడుకొందాం

విశాలాంధ్ర-కదిరి: తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడుకొందామని డివిజన్ యాదవ సంఘ నాయకులు సి.సూర్యనారాయణ యాదవ్, తాలూకా అసోసియేషన్ అధ్యక్షులు బి.శ్రీరాములు యాదవ్ అన్నారు. తిరుమల తిరుపతి కలియుగ దైవము హిందువుల ఆరాధ్య దైవము శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో అత్యంత పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదము తయారీలో కల్తీ జరిగిందని విషయంలో హిందువుల మనోభావాలు దెబ్బ తిన్న సందర్భంగా, పావ ప్రక్షాళనలో భాగంగా బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ తిరుమల లోనే గోశాల ఏర్పాటు చేసి స్వంతంగా డైరీ నిర్వహించి స్వామి నివేదించే లడ్డు తయారీకి అవసరమగు నెయ్యిని స్వంత డైరీ నుంచి మాత్రమే తీసుకోవాలని, వెయ్యి గోవులను టీటీడీ సమకూరుస్తూ, లక్ష గోవులను సమీకరించడానికి తమవంతు సహకారం అందిస్తామనడాన్ని డివిజన్ పరిధిలోని యాదవులందరూ స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

మహాలక్ష్మి అలంకరణలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి

విశాలాంధ్ర-పామిడి: మండల కేంద్రమైన పామిడి లో ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిని దసరా శరన్న వరాత్రి ఉత్సవాలా సంద ర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మహాలక్ష్మీ అలంకరణ చేటసి పూజలు చేశారు. రెండవ రోజైన శుక్రవారం ప్రాతఃకాలంనే అభిషేకాలు, కుంకుమ అర్చనలు, మహాలక్ష్మీ స్తోత్ర పారాయణం, లలిత సహస్ర నామ పారాయణంలను వాసవి మాతృ మండలి అధ్యక్షురాలు కె.రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. గీనమస్తే మహా మహామాయే శ్రీపిటే సూరపూజితే శంక చక్ర గదా హస్తే మహాలక్ష్మి నమోస్తుతేగీఅంటూ అమ్మవారిని స్మరిస్తూ పూజలు గావించారు. అమ్మవారి దర్శనానికి భక్తాదులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పిల్లలచే నృత్య ప్రదర్శనలు చేయిం చారు. వారికి ఆర్యవైశ్య సంఘం వారు బహుమతులు అందించారు. వచ్చిన భక్తాదులకు కల్లమడి సుబ్బారాయుడు శ్రేష్ఠి కుటుంబం అల్పాహారం, తీర్థప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షులు ఇల్లూరు ఉపేంద్ర తెలిపారు.

మహేశ్వర దేవిని గాయత్రి దేవిగా అలంకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చంద్రగిరి గ్రామం నందు వెలసినటువంటి శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠం నందు వెలసిన మహేశ్వరి దేవిని శుక్రవారం గాయత్రి, అలంకారం లో పూజలు నిర్వహించారు. కలశారాధన, పుష్పాలంకరణ, చండీ హెూమం, కథ శ్రావణం, ఉయ్యాల సేవ, మహా మంగళహారతి, పూజల నిర్వహించి భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేశామని, శ్రీగిరి పీఠాధిపతి (దేవేంద్ర స్వామి) యోగి నాథ్ మహారాజ్ స్వామివారి తెలిపారు.

మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి

విశాలాంధ్ర-గోరంట్ల: కరువు కాటకాలకు పుట్టినిల్లు అయిన ఉమ్మడి అనంతపురం జిల్లా నిత్యం కరువుతో విళయ తాండవం ఆడుతూ రైతన్నల జీవితాలతో చెలగాటం ఆడుతోందని గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండల వైసీపీ నాయకులు తహసిల్దార్ మారుతికి శుక్రవారం కలసి వినతి పత్రం అందజేశారు. కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా జిల్లా పరిధిలోని అతి పెద్ద మండలం గోరంట్ల మండలం అని, అత్యదిక విస్తీర్ణం గల మండలంలో అత్యధికంగా వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతు కుతున్న రైతన్నలు ప్రకృతి పగబట్టి ఎప్పుడు కూడా రైతులు ఆశించినంత దిగుబడి రాక పంటలు పండక రైతన్నలు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందని పరిస్థితి వ్యవసాయ దిగుబడి లేక తమ పిల్లలకు కనీసం మంచి విద్యను అందించే అవకాశం లేని పరిస్థితి చేసిన అప్పులు తీర్చడానికి జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు పయనం అవుతున్న రైతు కుటుం బాలు రాష్ట్ర ప్రభుత్వం రైతులు కోసం ప్రకటిం చిన రైతులకు పెట్టు బడి సహాయం అందక విలవిలలాడుతున్న రైతన్నలు ప్రకృతి కన్నెర చేయడంతో ఈ ఏడాది కూడా రైతులు పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు, కావున తమరు వ్యవసాయ అదికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రభుత్వం నుండి పంట నష్టపరి హారం రైతులకు వచ్చే విధంగా కృషి చేసి మండల రైతాంగానికి ఆదుకోవాలని ఇవాళ మండల నూతనగా భాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ మారుతీకి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలోవైసీపీ సీనియర్ నాయకులు కే వి రమణా రెడ్డి,గోరంట్ల మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వీర నారాయణ రెడ్డి,పట్టణ కన్వీనర్ మెదర శంకర, ఉపసర్పంచ్ రాజా రెడ్డి,ఉమాశంకర్ రెడ్డి, పగడాలవారి పల్లి శంకర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ యాదవ్, ఆరిఫ్,బాషా, ఓబులపతి, పులేరు సురేష్ రెడ్డి, కృష్ణ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. అనంతరం నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మారుతి ప్రసాద్‌కు మండల వైసీపీ ఆధ్వర్యంలో పూలమాలలతో సత్కరించారు.

క్రమశిక్షణ తోనే నాణ్యమైన విద్య సాధ్యం

విశాలాంధ్ర-గోరంట్ల: దేశానికి సేవ చేసి ప్రాణ త్యాగాలు అర్పించిన ఉన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని సిఐ బోయ శేఖర్ తో పాటు కళాశాల కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్ డే వేడుకలను ఏస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు ద్వితీయ మరియు తృతీయ సంవత్సర విద్యార్థులు ఇచ్చినా స్వాగత కార్యక్రమంలో ప్రిన్సిపల్ భక్తవత్సలం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పెద్దరాసు సుబ్రమణ్యం, గోరంట్ల స్టేషన్ సీఐ బోయ శేఖర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులు మీ భావి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని జీవితంలో మంచి ఉన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అప్పుడే మీరు కోరుకున్న ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలియజేసారు, ఈ వయసులో ఇతర ఆలోచనలు చేయకుండా మీ తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం కళాశాల విద్యార్థులు సిబ్బంది ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు,తదనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ భక్తవత్సలం విజయలక్ష్మి, కళాశాల అధ్యాపకులు ఆజాద్, జునీద్ భాషా, రఘునాథ రెడ్డి, నంద, అరవింద్, హరీష్, కవిత, శ్వేత, లక్ష్మి, శాంతి, నౌరిన్, రైజ్వానా తదితరులు పాల్గొన్నారు.

జీవితాన్ని మార్చేలా విజన్ ఉండాలన్నదే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-కదిరి: అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్వర్ణాంధ్ర 2047 జిల్లా విజన్ ప్లాన్ పుట్టపర్తిలో జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ త్వరలో తాలూకాలోని అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి, ఎటువంటి అభివృద్ధి చేపట్టాలో చర్చించి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజన్ ఉన్న గొప్ప ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. గతంలో ముందస్తు ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడం జరిగిందని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎస్సీ,ఎస్టీ డివిజన్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన కౌకుంట్ల రవితో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షులుగా ఎన్నికైన వెలిగొండ ఓబయ్యలను శుక్రవారం ఉరవకొండలోని ఆర్ అండ్ బి బంగ్లా ప్రాంగణంలో అమిద్యాల గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని వారు తెలిపారు. అమిద్యాల సర్పంచ్ శ్రీరాములు,ఎంపీటీసీ. ఓబయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్.రాజు, అమిద్యాలగ్రామస్తులు నారాయణస్వామి, టెక్నీకల్ అసిస్టెంట్ శివశంకర్ కోనాపురం ఏరిస్వామి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజేష్

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా రాజేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు.ఎస్సై పెనుకొండ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.బాధ్యతల స్వీకరణ అనంతరం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై రాజేష్ మాట్లాడుతూ స్టేషన్ పరిధి లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

విశాలాంధ్ర-రొద్దం: మండల ప్రజా పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా ఎల్. రాంకుమార్ శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పంచా యతీ కార్యదర్శిగా ఏ.గోవిందప్ప కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

పలువురికి సన్మానం, వీడ్కోలు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సూపరిటెండెంట్‌గా రమణ బాధ్యతలు స్వీకరించారు.బదిలీ అయిన సూపరిటెండెంట్ రామ్మూర్తికి కోడూరు పంచా యతీ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్, నాగేంద్ర కొడికొండ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ప్రభుదాస్ సోమగట్ట పం చాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు, వీరికి టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సచివాలయ సిబ్బంది ఎం.అరవింద్‌రెడ్డి, సి.రామాంజనేయులు, సి.విశ్వనాథప్ప, మంజునాథ, షా మీర్, మారుతి, షాహిల్, నజముద్దీన్, రామకృష్ణ ఆయా సచివాల సిబ్బంది సన్మానాలు చేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-అగళి: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండు మల తిప్పేస్వామి శనివారం మండలంలో పర్యటిస్తున్నట్లు జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, బీసీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, కెంచయాదవ్‌లు శుక్రవారం తెలిపారు. మండలం లోని తోలుత మధుడిలో ఆర్డీటీ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారం భించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఆర్.జీ.పల్లిలోని గ్రామ సచివాల యాన్ని సందర్శిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, కూటమి అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

ఈఓగా బాధ్యతల స్వీకరన

విశాలాంధ్ర-పామిడి: మండల కేంద్రమైన పామిడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా గోపాల్ శుక్రవారం ఉదయం10 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. పామిడి గ్రామపంచాయతీ ఈఓగా విధులు నిర్వహిస్తున్న పి.చంద్రశేఖర్ గార్లదిన్నెకు వెళ్లారు.ఆ కార్యాలయ సిబ్బంది, దళితసంఘ నాయకులు, సచివాలయ ఉద్యోగులు ఆయనకు పుష్ప గుచ్ఛం అందచేసి శుభకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా కొత్తచెరువు నుంచి సాధారణ బదిలీపై పామిడికి వచ్చానని,ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈవో గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగస్తులు, సచివాలయ సిబ్బంది, ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా, డెంగ్యులపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి చుక్కలూరు గ్రామం పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలకు మలేరియా, డెంగ్యూపై తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నీటి తొట్లలో ఉన్నటువంటి లార్వాలను గ్రహించి నీటితోట్లను శుభ్రపరచుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతంలో అబిట్ స్ప్రే చేయడం అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే లో భాగంగా నీటితోట్టలను ఖాళీ చేసి ఎండకు ఆరబెట్టి తర్వాత నీరు నింపుకోవాలనని ప్రజలకు సూచించారు. అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించారు.

రాష్ట్రంలోనే జిల్లాను అగ్రభాగాన నిలబెడదాం : మంత్రి

విశాలాంధ్ర-పుట్టపర్తి: దేశంలో ఏపీని అగ్రగామిగా నిలపాలని సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో జిల్లాను అగ్రపథాన నిలుపుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత పిలుపునిచ్చారు. శుక్రవారం స్వర్ణాంధ్ర 2047 జిల్లా విజన్ ప్లాన్ పుట్టపర్తిలో జిల్లాస్థాయి సమావేశం పుట్టపర్తి సాయి ఆరామంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖ మంత్రివర్యులు సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో అభి వృద్ధి చేపట్టాలన్ని, ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. దీనిలో భాగంగా జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అందించాలని సీఎం ఆదేశించారన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని శాఖల అధికారులు నియోజక వర్గాల వారీగా తమ శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ఎటువంటి అభివృద్ధి చేపట్టాలో చర్చించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయం, హార్టికల్చర్, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని, అభివృద్ధికి కావాల్సిన అన్ని వనరులూ ఉన్నాయని అన్నారు. వాటిని ప్రజా ప్రతినిధులు, అధికారులు సద్వినియోగం చేసుకుంటే జిల్లాను అభివృద్ధి బాట పట్టించొచ్చునన్నారు. రాబోయే అయిదేళ్లలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో మన అందరం కూడా సత్యసాయి జిల్లాను రాష్ట్రంలో అగ్రపథాన నిలబెట్టడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధికి సమావేశానికి హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎంతో విలువైన సలహాలు అందజేశారని, వాటిన్నింటిని నమోదు చేసుకున్నామని, క్షేత్రస్థాయిలో కూడా కూర్చొని నియోజక వర్గాల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

కేంద్రం సహకారంతో చేనేత అభివృద్ధి.... చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా నిలవాలని సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ చిత్తశుద్ధితో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు. కొద్ది రోజుల కిందటే చేనేత రంగంపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మాదిరిగా నూలుపై సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. చేనేతపై జీఎస్టీ మినహాయించాలని త్వరలో ఢిల్లీ వెళ్లి కేంద్రాన్ని కోరనున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయినా జీఎస్టీ భారం రాష్ట్ర ప్రభుత్వం మోయడానికి సిద్ధంగా ఉందన్నారు. చేనేతలకు మరింత ఆర్థిక దన్ను లభించేలా ట్రెండ్‌కు తగ్గట్లుగా కొత్త డిజైన్లపై శిక్షనని న్నామన్నారు. అలా తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం రాష్ట్ర ప్రభుత్వమే కల్పించనుంది. త్వరలో సెల్లర్స్, బయ్యర్స్ సమావేశం కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కలంకారీ వినియోగంపైనా చేనేతలకు శిక్షణిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రకృతి సంబంధమైన రంగుల వినియోగంపై చేనేత కార్మికులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఖాదీ బోర్డు ద్వారా రుణాలిచ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టబోతున్నామన్నారు. త్వరలోనే నియోజక వర్గంలో ఖాదీ బోర్డు రుణాల సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి సింధూర రెడ్డి మాట్లాడుతూ అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని అన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెంద దిశగా కొత్త టెక్నాలజీని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 ప్రణాళికను రూపొందించాలన్నారు. జిల్లా అభివృద్ధికి అన్ని విధాల సహకారాలు అందిస్తామని పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి తాను కొన్ని ప్రతిపాదనలో ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మాట్లాడుతూ విజన్ ఉన్న గొప్ప ప్రజానాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. గతంలో ముందస్తు ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు.